

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24 మార్చి 2024 10 పేజీలు


## ప్రజలు స్వేచ్ఛగా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వేములవాడ**

శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు ధైర్యంగా, స్వేచ్ఛగా వినియోగించు కునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతు ందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహ ణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలో తిప్పపూర్ బస్టాండ్ నుండి గుడి నుండి బద్దీ పోచమ్మ,పోలీస్ స్టేషన్ మీదుగా చెక్కపెల్లి బస్టాండ్ ,కోరుట్ల బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ (మిగతా 2లో)







## ఓటమితో కుంగిపోకుండా

# గెలుపుదిశగా పయనిద్దాం

### - కాంగ్రెస్ కు ఓటు వేసినందుకు బాధలో తెలంగాణ ప్రజలు

### - మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

భారత రాష్ట్ర సమితికి సంబంధించిన నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనించేందుకు శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, ఆ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి (మిగతా 2లో)



# కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్ సస్పెండ్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆలయం ఈవో టి వెంకటేశును సస్పెండ్ చేసినట్టు దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు శనివారం ఉత్తర్వులు వెల్లడించారు. ఇటీవల కొండగట్టు ఆలయ సంబంధించిన టెండర్ల విషయాలతో పాటు వివిధ దుకాణాలు లీజు డబ్బులకుసంబంధించిన అనేక అవకతవకాలు గురించి ఈనేపథ్యంలో ఈవో పర్యవేక్షణ లోపంతో ఉండడంతో అయినను సస్పెండ్‌కు గురయ్యారు. ఈనెల 21న ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ జ్యోతి ఆధ్వర్యంలో విచారణజరిపిన ఉన్నంతాధికారులకు నివేదిక అందజేశారు. ఈ మేరకు ఆలయ ఈవో వెంకటేష్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

### - 10 కిలోల గంజాయి స్వాధీనం - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు జరిపిన సోదాలలో ఐదు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పది కిలోల గంజా యిని స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు (మిగతా 2లో)



# సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి

### - రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### - పారువెల్ల, ఖాసింపేటలో దెబ్బతిన్న పంటల పరిశీలన

**సూర్య గన్నేరువరం**



ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల వారీగా సమగ్రంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గన్నేరువరం మండలం పారువెల్ల, ఖాసింపేట గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పొద్దుతి రుగుడు, మక్కజొన్న పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. దెబ్బతిన్న పొద్దు తిరుగుడు గింజలు, మక్క కంకు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బాధిత రైతులు యాళ్ళ చంద్రశేఖర్‌రెడ్డి, గుజ్జ హరీష్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు.. పెట్టుబడికి ఎంత ఖర్చు చేశారు. ఎంత పంట నష్టం జరిగింది.. పెట్టుబడి ఎంత వచ్చేది.. అన్ని వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. మక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, ఆయిల్ ఫామ్ పంటలతోపాటు కూరగాయలను పండిస్తున్నామని రైతులు వివరించారు. ఒకే రకమైన పంట కాకుండా వివిధ రకాల పంటలను పండిస్తున్నామని (మిగతా 2లో)



# సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల వివరాలను రైతు వారీగా త్వరగా సేకరించి నివేదిక అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఏ ఒక్క రైతు తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దిగుబడి వచ్చే సమయంలో వర్షం కురియడం వల్ల పంటలు దెబ్బ తినడంతో నష్టం జరిగిందని చెప్పారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని అధికారులు వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా తిరిగి పంట నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.

**కానుక మొక్కల పెంపకం చేపట్టండి**

రాబోయే వర్షాకాలంలో కానుగ మొక్కల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఖాసింపేటలో మక్కజొన్న పంటను పరిశీలించిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో రహదారుల వెంట కానుగ చెట్లను పెంచాలని తద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. రహదారుల వెంట చాలా చక్కగా కానుక చెట్లు పెరిగాయని కలెక్టర్ చెప్పారు. నర్సరీల్లో కానుక మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు. మొక్కల సంరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భిక్షపతి, ఎంపీడీవో శంకర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎంపీఓ పివి నరసింహారెడ్డి, ఏఈఓ అనూష, మోహన్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**

పాల్గొన్న కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజల తిరస్కరణకు గురై ఓడిపోలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మాయలో పడేసి గెలిచిందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిరుపేదలకు, రైతులకు, కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, రైతులకు ఎన్నోరకాల ప్రయోజనాలను చేకూర్చినప్పటికీ కాంగ్రెస్ మాయలో పడి ఓట్లు వేశారని అన్నారు. కొత్త ప్రభుత్వాన్ని కోరుకున్న తెలంగాణ ప్రజలు మూడు నెలల తర్వాత కొత్తదనం బూటకమని తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీని ఓడించి నందుకు ప్రజలు బాధపడుతు న్నారని అన్నారు. కార్యకర్తలు శ్రమిస్తే పెద్దపల్లి పార్లమెంటు పై గులాబీ జెండా ఎగరవేయడం పెద్ద విషయం కాదని అన్నారు. అదేవిధంగా జిడికె-11వ బొగ్గు గని కార్మికులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సింగరేణి కార్మికులను కలుసుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆదరించి ఎంపీగా గెలిపించాలని కోరారు. తాను సింగరేణి కార్మికునిగా పని చేశానని సింగరేణి కార్మికులు అంటే తనకు ఎంతో అభిమానం అని మీలో ఒకనిగా తనను ఆదరించి ఎంపీగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఫోటో పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఫోటో పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఆర్య వైశ్యులందరం మన ఇళ్ళల్లో అమ్మవారి ఫోటో పెట్టుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. ఎవరి ఇంట్లో అయితే అమ్మవారి ఫోటో లేదో వారు పట్టణ సంఘం కార్యాలయంలో ప్రతి రోజు సాయంత్రం 5 నుండి 7 గంటలవరకు ఉచితముగా పంపిణీ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం, యువజన సంఘం పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రాజేందర్ నగునూరి,పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్అదనపు ప్రధాన కార్యదర్శి ,కొంజర్ల శ్రీకాంత్, తో పాటు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్,గౌరీ శంకర్ కాంప్లెక్స్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు రాచమల్ల భద్రయ్య, గణేష్ నగర్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు కోలిపాక శ్రీనివాస్, మారుతి నగర్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు యంసాని అశోక్, భారత్ టాకీస్ అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి రెగురి మారుతి, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడని అన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని, ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, దోమ్మటి వేణుగోపాల్, జూపాక శివమణి, అరుణ్, కుమార్, రాఘవ, దేవేందర్ పాల్గొన్నారు.



# పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య, గన్నేరువరం**



మండలంలోని కాసింపేట గ్రామ శివారులో శనివారం రోజున గన్నేరువరం పోలీస్ సిబ్బంది పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. ఆడెపు రాజు, బొజ్జ ఐలయ్యలు డీసీఎం వ్యాన్ లో దాదాపు 80 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. వ్యాన్ ను అదుపులోకి తీసుకొని కేసు రిజిస్టర్ చేసి పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించడం జరిగిందని గన్నేరువరం పోలీస్ అధికారులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు పంజాల కుమారస్వామి సోదరుడు పంజాల తిరుపతి గౌడ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని ఆయన కుటుంబ సభ్యులకి తెలిపారు. తిరుపతి గౌడ్ సామిల్ యజమానిగా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, నాయకులు వర్ధినేని రవీందర్ రావు, మొలుగురి పూర్ణచందర్, ఐలయ్య, రావుల రాజ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బర్త్డే వేడుకలకు వచ్చి అనంత లోకాలకు

**సూర్య మల్లాపూర్**



బర్త్డే వేడుకలకు వచ్చి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల్ ధర్మోర గ్రామానికి చెందిన శివకుమార్ (19) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన తన మిత్రుడి బర్త్డే ఆదివారం వున్నందున ముందస్తు వేడుకలకు వచ్చి మిత్రులంతా కలిసి సరదాగా గ్రామ శివారులోని చెరువు వద్ద బావిలోకి ఈతకు వెళ్లారు. ఒకరి తర్వాత ఒకరు బావిలో దూకారు శివకుమార్ కు ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు ఎంత వెతికిన శివకుమార్ కనిపించకపోవడంతో గ్రామస్థులకు, పోలిసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న మల్లాపూర్ ఎస్ఐ పబ్బ.కిరణ్ కుమార్ గజ ఈతగాళ్ళతో మృతదేహాన్ని వెలికి తీయించి పోస్ట్ మార్టం నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు.జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లాలో 06 చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంతే కాక జిల్లా పరిధిలో. డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని 50,000 రూపాయల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే అట్టి నగదు సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని ప్రజలు వాహనాల తనిఖీ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సి.ఐ లు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్.ఐ లు పృథ్వీదర్ గౌడ్,అంజయ్య, రాజు ,జిల్లా పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**

చేసిన విలేకరుల సమావేశంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టును వివరించారు. జిల్లాలోని రాయికల్ మండలం వడ్డెర గ్రామానికి చెందిన పెనుగొండ గణేష్, లాల్య నాయక్ తండాకు చెందిన మలావత్ సతీష్, కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన తోట అజయ్, ఉప్పమడుగు గ్రామానికి చెందిన ఆవుల సాగర్, మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన రావుల కారి నితిన్ లు గంజాయి కి అలవాటు పడి, దాంతో పాటు గంజాయి అమ్మి డబ్బు సంపాదించడం కోసం విశాఖ పట్నం నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తుండగా రాయికల్ శివారులో, మల్లాపూర్ మండలం రేగుంట వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా పట్టుబ డ్డారు. నిందితులను పట్టుకున్న మెట్టుపల్లి సిఐ, మల్లాపూర్ ఎస్సై, కానిస్టేబుల్లు సంతోష్, కిరణ్, సుమన్, పి. సంతోష్, ప్రశాంత్, సురేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# పోలీస్ కానిస్టేబుల్ సస్పెండ్

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సుదర్శన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారిచేసారు. వివరాల్లోకి వెళితే.. గత కొద్దిరోజుల క్రితం మండలంలోని నడికుడ గ్రామంలో ఓ వ్యక్తి తన పోలంలో కంప్రెసర్ సహాయంతో బండ రాళ్లను తొలగిస్తున్న క్రమంలో అటుగా వెళ్లిన కానిస్టేబుల్ వ్యక్తి ని భయభ్రాంతులకు గురి చేస్తూ చేతివాటం చూపి రైతు వద్దనుండి 4000రూ. తీసుకుని వెళ్లి. మళ్ళీ కొంత డబ్బు పోన్ పే ద్వారా చేయించుకోగా ఇది కాస్తా జిల్లా ఎస్పీ దృష్టికి చేరడంతో విచారణ జరిపి కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది

# ఆర్ఎంపి కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపి బొద్దుల సత్యనారాయణ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి తోటి ఆర్ఎంపి వైద్యులు ఆర్థిక సహాయంగా రూ. 30,000 శనివారం అందజేసి మేమున్నామంటూ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, ఎథిక్స్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, కోశాధికారి రాజేష్, గౌరవ అధ్యక్షులు తిప్పని సమ్మయ్య, తోటి వైద్య మిత్రులు కొమురయ్య, మ్యాక శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, మోర శ్రీనివాస్, రాజేందర్, నరేష్, మనోహర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శాతవాహన వికల్ప -2024, ఆరోహణ -2024 ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను గెలుచుకుని ప్రతిభ చాటినట్లు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత గురువారం కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ వారు నిర్వహించిన మేనేజ్మెంట్ మీట్ ఆరోహణ-2024లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో 7 అంశాలలో బిజినేస్ క్విజ్, ఆడ్మాకింగ్, రోల్ ప్లే. తదితర 6 అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ ఛాంఫియన్ షిప్ గెలుచుకొన్నారని తెలిపారు.అలాగే మార్చి 14వ తేదీన నిర్వహించిన వికల్ప -2024 ఓవరాల్ ఛాంపియన్ షిన్ కూడా గెలుచుకున్నారని తెలిపారు,ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్. వైస్ ప్రిన్సిపాల్స్, డా. బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్రెడ్డి, మెనేజ్మెంట్ విభాగం, కామర్స్ విభాగం అధ్యాపకులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



# మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కక్కిరాల అఖిల్ పుట్టినరోజు సందర్భంగా సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా రేకుర్తి వృద్ధాశ్రమంలో వేసవికాలం సంధర్భంగా వారి యొక్క అవసరాల నిమిత్తం కూలర్ ఇవ్వడం జరిగింది. అందుల పాఠశాలలో ఫ్యాన్ డొనేట్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది పేద మహిళలకి చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రూపా హానూరు తదితరులు పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా తమ యొక్క పుట్టినరోజు సందర్భంగా ఇలా పేదవారికి అవసరమైన వస్తువులు ఇవ్వడం చేస్తే లేనివారికి చాలా సంతోషంగా ఉంటుంది. వృధా ఖర్చు చేయకుండా ఈటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని చకిలం స్వప్న శ్రీనివాస్ కోరారు.

# భగత్ సింగ్‌ను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అల్ ఇండియాయూత్ లీగ్ (AIYL) జిల్లా కమిటీ ఆధ్వర్యం లో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా బోయవాడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం యూత్ లీగ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. ప్రశాంత్‌కుమార్, కె. బద్రినేతలు మాట్లాడుతూ భగత్ సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పానని డిమాండ్ చేసారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం మహెూన్నతమైన పోరాటాలు చేసి, చివరికి ఉరికంబాన్ని ముద్దడిన భగత్ సింగ్, రాజుగురు, సుకుదేవు లను జీవిత చరిత్రను పాఠ్యాంశం లో చేర్చాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రంలో యూత్ లీగ్ జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళులర్పించిన కార్పొరేటర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సర్దార్ భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి, షాహిద్ దివాస, అమరవీరుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడారు. భగత్ సింగ్ లాంటి స్ఫూర్తిని నేటి యువత కూడా అలవాటు చేసుకోవాలని, సమాజ హితం కోరుతూ ఆరోజు బానిస సంకెళ్లు తెంచటం కోసం భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ వారి పోరాట లక్ష్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంకిలాబ్ జిందాబాద్ అనేటువంటి నినాదాలు స్ఫూర్తి నింపుతాయన్నారు. నేటి యువత పట్టుదలతో కూడుకున్న లక్ష్యాలు సాధించి సమాజానికి ఉపయోగపడాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగదనుల స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజ అభ్యుదయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై పి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 65 సార్లు రక్తదానం చేసిన కె. యాదవ రాజు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడప భాస్కర్, కె రామన్న, శేఖర్, అరవింద్, అమరేందర్, శ్రావణ్, సాయి కిరణ్, హరిహరన్, కర్ణాకర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం 2024 లో బాగంగా శనివారము జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా, వైద్య సిబ్బంది తమ, తమ పరిధిలో ఉన్న స్కూల్స్, యూనివర్సిటీ లో విద్యార్థులకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సుజాత మాట్లాడుతూ దగ్గు, స్వల్ప జ్వరం, ఛాతీ నొప్పి గల వారిని గుర్తించి శాంపిల్స్ సేకరించి, క్షయ వ్యాధి నిర్ధారణ కోసం పంపించాలని, వ్యాధి సోకిన వ్యక్తికి ఉచితంగా మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అదే కాకుండా ప్రభుత్వం అందిస్తున్నటువంటి నిక్షయ్ పోషణ యోజన పథకం కింద చికిత్స పొందుతున్న కాలంలో ప్రతి నెల రూ. 500/- చొప్పున లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుందని తెలియజేశారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, ఏఎన్ఎం, ఆశలకు వారికి అవార్డు లను డా. సుజాత అందించడం జరిగింది. ఈ కార్యక్రమము డా. కె.వి రవీందర్ రెడ్డి, DTCO జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమములో డా. రాజగోపాల్, PODTT, NTEP సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎద్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "ఆర్యభట్ట గణిత ఛాలెంజ్" పోటీలలో స్థానిక పారమిత హెరిటేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు,ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను శనివారం పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ముగ్గురు 10వ తరగతి విద్యార్థులు జి. హర్షికాంత్, బి. విశాల్ రెడ్డి, సి.హెచ్ లక్ష్మీ హాసినిలు స్థానం సాధించారన్నారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా, డైరెక్టర్స్ రశ్మిత, అనుకర్ రావు, ప్రసూన, వినోదరావు, వి.యు.ఎమ్ ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ ఇ.సంపత్,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ హనుమాన్ భజన మండలి

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర స్థాయి భజన పోటీల్లో చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి కి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి పొందారు. కరీంనగర్ జిల్లా కేశవపట్నంలో గాజుల నందన్ స్మారకార్థం శివకేశవ భజన మండలి పర్యవేక్షణలో జరిగిన రాష్ట్రస్థాయి భజన పోటీలలో శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి పదివేల16ల నగదు బహుమతిని సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 32 భజన బృందాలు భజన పోటీలలో పాల్గొనగా చొప్పదండి కి చెందిన శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు తమ భజన భక్తి పాటలతో చూపరులను, నిర్వాహకులను ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచారు .ఈ పోటీలలో చొప్పదండికి చెందిన చీకట్ల లచ్చయ్యకు ఉత్తమ గాయకుడిగా ఎంపికై 1016 నగదు బహుమతిని సాధించాడు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులను గ్రామస్తులు అభినందించారు. భజన పోటీలలో హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్లో లచ్చయ్య, డోలక్ రాజు, పిట్టల రఘుమోహన్, దండే కొమురయ్య, పూదరి రాములు, బత్తుల రవి, చిలకలూరి రాజన్న, మొలుమూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు వైద్యుల సలహాలు పాటించాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం కోసం, పుట్టబోయే వారి ఆరోగ్యం కోసం వైద్యుల సలహాలు పాటించాలని, సరైన ఆహారాన్ని తీసుకోవాలని హుజురాబాద్ ఇంచార్జీ సిడిపిఓ తిరుమల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాబీర్ హుస్సేన్ లు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో పోషణ అభియాన్ పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సామూహిక అన్న ప్రాసన, శ్రీమంతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పిల్లల యొక్క బరువులు, ఆహారపు అలవాట్లు ( పోషకాహారం ), వ్యక్తిగత పరిశుభ్రత లపై అవగాహన అవసరమని అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ ప్రసవాలు తీసుకోవాలని అన్నారు. ప్రసవం అవగానే ముర్రుపాలు పుట్టిన పిల్లలకు తాగించాలని, అవి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ ఇరుసం నాగరాజు మాట్లాడుతూ మార్చి నెలలో పోషణ పక్వాడ కార్యక్రమం, ప్రతి అంగన్ వాడి సెంటర్ లో నిర్వహిస్తు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు రాధ, పద్మ, రజిత, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# బెస్ట్ రైటర్, సింగర్ గా గోనెల సమ్మన్న ముదిరాజ్

**సూర్య, వీణవంక**



గాజుల నందన్ దశదినకర్మ సందర్భంగా స్మారకార్థం ఏర్పాటు చేసిన భజన పోటీలలో పాల్గొన్న గణేష్ కళాకారుల సంక్షేమ సంఘం మల్లారెడ్డిపల్లి గ్రామ కళాకారులు గోనెల సమ్మన్న ముదిరాజ్ స్మారక గీతం రాసి, పాడినందుకుగాను మంచి రచయితగా, గాయకుడిగా ప్రత్యేకంగా బహుమతిని అందుకున్నాడు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గోనెల పెద్దులు ముదిరాజ్, కొలిపాక రామస్వామి ముదిరాజ్, కొలిపాక శ్యామల ముదిరాజ్, పూదరి రమేష్ ముదిరాజ్, గోనెల రమేష్ ముదిరాజ్, గంధం ప్రశాంత్, దూలం సురేష్ గౌడ్, డప్పు రామ్ రాజేశ్వర్, డోలక్ వేణు చారి, కళాకారులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు గణేష్ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గోనెల పెద్దులు ముదిరాజ్ ని, కళాకారులందరినీ ఘనంగా సన్మానించారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పొనుగోటి

**సూర్య వెల్గటూర్**

వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ, ప్రభుత్వ విప్పు అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీఎస్ఆర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో పెగడ పల్లి జెడ్పీటిసి రాజేందర్ రావు జిల్లా రా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్ ఉన్నారు. పీఎస్ఆర్ అంతకుముందు ప్రభుత్వ విప్పు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం గాంధీ భవన్ లో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ధర్మపురి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వారికి సూచించారు. ఈ





కార్యక్రమంలో ఎంపీటీ సిలు జాడి సుజాత రాజేశం, రంగు తిరుపతి,మాజీ సర్పంచులు గెల్లు శేఖర్ యాదవ్, నిషాంత్ రెడ్డి,సత్యనారాయణ గౌడ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు యాదవ్, యాదవ సంఘం మండల అద్యక్షులు మాచర్ల రాజేందర్ కాంగ్రెస్ నాయకులు గొపతి నరేష్ రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## రోగులకు పండ్ల పంపిణి



**సూర్య, కోరుట్ల టౌన్**

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ నాయకులు శనివారం రోగులకు పండ్లు, నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం,అయిలాపూర్లోని శ్రీ పద్మనాభ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర,జిల్లా నాయకులు కోరుట్ల నియోజకవర్గం నాయకులు,, పదాధికారులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా జరపాలి

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివసాయిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారి కంగా నిర్వహించాలన్నారు. భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరయిన గౌరవాన్ని దక్కించాలన్నారు. బాంబులు, పిస్టల్స్ విప్లవం చేయవు విప్లవం అనే కత్తి ఆలోచనల రాయిపై పదును పెడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, పట్టణ అధ్యక్షుడు శివసాయిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాహుల్, నాగరాజ్, అర్చన ,కల్యాణి , సుతక్రుని, స్రవంతి ,కీర్తన ,సంజయ్ ,వేణు, అక్షయ్ కుమార్, మనోజ్, అబూ ,వరుణ్ సయితేజ ,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవ పట్నంలో పోషన్ పక్వాడ్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు పెట్టే అనుబంధ పోషకాహారం గురించి, తల్లులలో ఉన్న రక్తహీనత, పిల్లల బరువులు తీయించడం గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు వి రమాదేవి, ఎస్ రమాదేవి, స్వప్న, జలజ, తల్లులు పాల్గొన్నారు

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ కవితా రాణి**

**సూర్య జగిత్యాల టౌన్**



సరైన పోషకాహారం తీసుకోవడం వల్లే తల్లి, బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవితా రాణి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం జగిత్యాల పట్టణంలోని విజయపురి అంగన్వాడి కేంద్రంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు పాటించవలసిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పోషకాహారం, టీకాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల గర్భిణులు బాలింతలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూపర్వైజర్ వివరించారు. గర్భం దాల్చినప్పటి నుండి ప్రసూతి అయ్యేవరకు గల 1000 రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, అరుణ, యతీశ్వరి, కళావతి, మాధవి, సీమ, లక్ష్మి, జయమాల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం తో పాటు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారి వాణీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆఫీస్ లోని ఎక్స్ రిజిష్టర్ లను వాణీ పరిశీలించారు, రైతు వేదిక , మండల కేంద్రం లో అన్ని రిజిష్టర్ లు ఎప్పటికపుడు సరిచూసుకోవాలి అని తెలిపారు, అనంతరం మండల వ్యవసాయ అధికారి నాగమణి , ఏఈఓ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి వారి కార్యకలాపాలను తెలుసుకున్నారు, ప్రస్తుతం చేయవలసిన కార్యక్రమాల గురించి ఆదేశాలిచ్చారు. షాపు లోని అన్ని లైసెన్సులు రిజిష్టర్ లు పరిశీలించారు.

## పదవ తరగతి పరీక్షల్లో 99.82 శాతం హాజరు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో శనివారం గణితం పేపర్ కు 64 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11396 విద్యార్థులకు గాను 11376 విద్యార్థులు హాజరైనట్టు డిఈవో జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.82%, సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 3 పరీక్ష కేంద్రాలలో 651 విద్యార్థులకు గాను 623 మంది విద్యార్థులు హాజరు కాగా వీరి హాజరు శాతము 95.70 శాతం నమొదయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా, 2 పరీక్షా కేంద్రాలను, రాష్ట్ర పరిశీలకులు 5 పరీక్షా కేంద్రాలను, అదనపు కలెక్టర్ రాంబాబు 2 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ 19 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారని వివరించారు

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్ రెడ్డి









**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం బార్అసోసియేషన్ ఎన్నికలు జరగగా ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు ,సంయుక్త ప్రధాన కార్యదర్శిగా మద్దుల రోజా, కోశాధికారిగా చిలువేరి రాజశేఖర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మచ్చ వెంకటరమణామూర్తి ,చిన్న విశ్వనాథం, ఓటారికారి శ్రీనివాస్ ,సంఘ విజయసాయిలు తెలిపారు. అధ్యక్ష ఎన్నికలు ఈనెల 28 న నిర్వహించనున్నట్లు వారు తెలిపారు .అధ్యక్ష ఎన్నికలలో తన్నీరు శ్రీనివాసరావు, బైరి విజయ్ కుమార్ పోటీలో ఉండగా ,జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవి కోసం సయ్యద్ అసాదుద్దీన్, ఎండి ఫస్యుద్దీన్ ,మరిపెల్లి గంగాధర్, సుతారి నవీన్ ,చింత కింది ప్రేమ్ కుమార్ ,ఉరడి నరేందర్లు పోటీలో ఉన్నారని వారు తెలిపారు.

## రైసింగ్ స్కూల్లో ముందస్తు హెూలీ సంబరాలు





**సూర్య, కోరుట్ల టౌన్:**

పట్టణంలోని రైసింగ్ స్కూల్లో శనివారం ముందస్తు హెూలీ సంబరాలు విద్యార్థులు ఉత్సహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుదేల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 'హెూలీ' వస్తుందంటే చాలు.. దేశమంతా పండుగే. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయన్నారు. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హెూలీని 'హెూళికా పుర్ణిమ'గా కూడ వ్యవహరిస్తారన్నారు. ఈ వేడుకల్లో డైరెక్టర్లు లిఖిత, షహీదా బేగం, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్, బిజెపి నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య... కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల్ SC సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులుకొయ్యడి మహిపాల్ రెడ్డి మహేందర్ గౌడ్ మండ రమేష్ పాలకుర్తి మల్లయ్య రంజిత్... ఈదుల లక్సమన్... యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం24 మార్చి 2024




## ఎస్సారెస్పీ ఎల్లంపల్లి ప్రాజెక్టులలో నీళ్లున్నా పంటలు ఎండబెడ్తున్న కాంగ్రెస్ సర్కార్

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**

ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, స్థానిక పాలకులకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకు పోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులుఆగమవుతు



న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెట్లు తెరిచామని, ఎవరైనా పార్టీలోకి చేరవచ్చని ప్రకటనలు చేస్తున్న పాలకులు రైతులకు భరోసా కల్పించేలా ప్రాజెక్టుల గేట్లు తెరువాలని ఆయన హితవు పలికారు. పార్టీ గెట్లు తెరిచే బదులు ప్రాజెక్టుల గేట్లు తెరిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్న నాయకులు రైతుల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పదవుల కోసం ఆరాటప డవద్దని, రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేయాలన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం, నీళ్లు ఇచ్చి ఆదుకున్నాడని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎం ఇచ్చిందని, ఏం పని చేస్తుందని చెప్పుకోలేని పరిస్థితి ఉందని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత పాలకులు, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేయాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, పెగడ శ్రీనివాస్, మాచిడి రాజు గౌడ్, ఆకుల రాజబాపు, చెరుకు తోట ఓదెలు, ప్రభాకర్ రెడ్డి,భీముని వెంకటస్వామి రైతులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయం లోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో కుట్టు-మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. టైలరింగ్ శిక్షణ పొంది ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో క్లాత్ కట్టింగ్ మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయడంపై రిసోర్స్ పర్సన్ అంజలి శిక్షణ ఇచ్చారు. అలాగే మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య మహిళలకు ఆర్థిక ద్రవయోల్బణంపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలపై పొదుపు నిర్వహణ బడ్జెట్‌పై వివరించారు. ప్రతి ఒక్క మహిళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్ప్ లైన్ నంబర్స్, సఖి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, అంగన్వాడీ, సీనియర్ సిటిజన్స్ డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. డీఆర్డిఓ రవీందర్, ఏడిఆర్‌డి ఓ రవికుమార్‌లు శిక్షణను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం కళ్యాణి, జిల్లా సమైక్య అధ్యక్షులు సరస్వతీ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనలో.. ఉత్తమ సేవలకు గుర్తింపు

**- చికిత్స పర్యవేక్షకులు తిరుపతికి పురస్కారం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి అందిస్తున్న ఉత్తమ సవలకు గాను పురస్కారం లభించింది. ప్రతి ఏటా మార్చి 24న జరుపుకునే క్షయ వ్యాధి నిర్మూలన-2024 వేడుకలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహంచారు. ఈసందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి వ్యాధి నిర్మూలనలో భాగంగా అందిస్తున్న విశేష సేవలను గుర్తించి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.సుధాకర్‌ల చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. తిరుపతి సేవలను అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈకార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మందల ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ పాలిక్లినిక్ వైద్య సేవలు

**సూర్య పెద్దపల్లి**



జిల్లాకేంద్రంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పెద్దపల్లి అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్ అన్నారు. పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద గల విజయ మందల ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ పాలిక్లినిక్ వైద్య సేవలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ, హైద్రాబాదు, కరింనగర్ వంటి పెద్దపెద్ద నగరాల్లో లభ్యమయ్యే వైద్యం, అతితక్కువ ధరల్లో ప్రజలకు అందించేందుకు పెద్దపల్లిలో ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. పాలిక్లినిక్ వైద్యం అవసరమయ్యే రోగులు విజయ మందల ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంతకుముందు విజయ మందల హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ మందల శ్రీదేవిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, సీనియర్ వైద్యులు టి.వెంకటేశ్వరరావు, వైద్యులు స్వరూపకిరణ్, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అనూష, మందల వాసుదేవరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణిత పరీక్ష.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో శనివారం 10వ తరగతి గణిత పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి తెలిపారు. జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి గణితం పరీక్షలో 7,728 విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షలు విభాగం 3 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు

## రెవెన్యూ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభించిన మంథని ఆర్డిఓ హనుమా నాయక్

**సూర్య మంథని**



వేసవి కాలం దృష్ట్యా మంథని రెవెన్యూ కార్యాలయం కి వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చల్లని మంచినీరు సౌకర్యాన్ని ఆర్డీవో హనుమాన్ నాయక్ ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని కార్యాలయానికి వచ్చే ప్రజలు మరియు ఉపాధ్యాలు, విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఏ ఓ రవీందర్ మరియు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాలుగొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోకపోతే అనారోగ్యం పాలవుతారు

**-ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పీడీ రవూఫ్ ఖాన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గర్భిణీలు, బాలింతలు పోషకాహార విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పీడీ రవూఫ్ ఖాన్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశంలో శనివారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమాన్ని అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశన , అక్షర అభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతం తో పాటు తల్లులకు పోషకాహార విలువల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వల్ల పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డు లో బరువు సూచించిన విధంగా ఉండాలని, ప్రతి నెల పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు తీసుకొచ్చి పిల్లల బరువు, ఎత్తులను తనిఖీ చేయాలని సూచించారు. అంతేకాకుండా పిల్లల బరువు, ఎత్తు పెరిగేలా తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలను టీచర్లు తల్లులుగా చూస్తారన్నారు. అలాగే పోషణ - పక్వాడా కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాలపై కిషోర్ బాలికకలకు, గర్భిణీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వరూప, అంగన్ వాడీ సూపర్వైజర్ లు ,మాటేటి. శారద,కొప్పుల అనిత, లక్ష్మి, టీచర్లు గుమ్మడి శారద,లక్ష్మీ,రబియా, జయసుధ ,అమల,మణి నాగసరోజ, శివ, నాగాంజలి,పద్మ విజయలక్ష్మి,భాగ్య,షరీఫ్ నిసా, గర్భిణీలు, తల్లులు ,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా శనివారం పాఠశాలలో హెూలీ సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు రంగులు పూసుకుని హెూలీ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితాలలో కలర్ ఫుల్ గా ఉండాలని ఈ హెూలీ పండుగను అందరూ ఆనందోచాలతో జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ మణి, భూలక్ష్మి, శారద, సుమలత, ఋతువ్య, పద్మ, రాసవి పాల్గొన్నారు.



# రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై, నాయకులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ వామపక్షపార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ చౌరస్తాలో సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్లకార్డులతో, మోడీ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా, స్వచ్ఛందంగా, పనిచేసే కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈ డి, ఐ టి, సిబిఐ లను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరుగుతున్న చట్ట ఉల్లంఘనలను పట్టించుకోకుండా బిజెపియేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తుందన్నారు. ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిని ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి అరెస్టులు దాడులు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సృజన్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, సిపిఐ,సిపిఎం నాయకులు పైడిపల్లి రాజు, కే మల్లవ్వ, కే బుచ్చన్న, తిప్పారపు సురేష్, జి.తిరుపతి నాయక్, పుల్లెల మల్లయ్య, గజ్జల శ్రీకాంత్, బి మహేందర్, రాయి కంటి శ్రీనివాస్, మచ్చ రమేష్, బి సదాశివ, కే అరవింద్, చందు, నవీన్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి

సూర్య, వీణవంక



వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో అనారోగ్యంతో పొనగంటి లక్ష్మీ, దూలం శ్యామ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న అతిథి దేవలపల్లి కొమ్మిడి రాకేష్ రెడ్డి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్, సతీష్ గౌడ్, ప్రశాంత్, మాజీ సర్పంచ్ మధుకర్, రాజు, శ్రీనివాస్, సమ్మయ్య, మోహన్, వేణు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే గర్భిణీలకు ఆరోగ్యం



సూర్య, కోనరావుపేట

పౌష్టికారంతోనే గర్భిణీలకు ఆరోగ్యఉంటారని అంగన్వాడి సూపర్వైజర్ గంగ లక్ష్మి అన్నారు.శనివారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్2లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం కోడి గుడ్లు, పాలు, ఆకుకూరలతో కలిపిన పప్పు అన్నం గర్భవతులు బాలింతలు తప్పకుండా తీసుకోవాలన్నారు.ఐరన్ కు సంబంధించి బెల్లం, పల్లీలు తీసుకోవాలని సూచించారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని అలాగే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. ప్రీస్కూల్ కు వచ్చే పిల్లలకు అంగన్వాడి కేంద్రం అందించే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పిల్లలకు రక్తహీనత ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి, గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన రెడ్డి సంఘం

-వృద్ధాశ్రమానికి లు, బాలికల వసతి గృహానికి నిధులు కేటాయించాలని వినతి పత్రం.



సూర్య, శంకరపట్నం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను మల రేవంత్ రెడ్డిని హైదరాబా దులోని ఆయన నివాసంలో అర్ బి వి అర్ అర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో. కార్యవర్గ సభ్యులతో అంత కలిసి శనివారం ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి పూల పుష్పం అందజేస్తూ ఘనంగా సన్మానించారు ... ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ. జిల్లాలో రెడ్డి కులబాంధవుల కోసం అనాథ వృద్ధుల ఆశ్రమం నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు...అలాగే రెడ్డి విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బి ఇడీ కాలేజీ బాలికల వసతి గృహం అసంపూర్తిగా ఉందని, దాని నిర్మాణం పూర్తి చేయడానికి 2 కోట్ల రూపాయల నిధులు కేటయించాలని వివరించారు...దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించారని...దానికి ముఖ్యమంత్రి కృజ్ఞతలు రెడ్డి సంఘం తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడీ, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గన్ను మహేందర్ రెడ్డి, రేకులపెల్లి రవీందర్ రెడీ నాగేశ్వర్ రెడ్డి, పెండ్యాల రామ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి , దృవ భాస్కర్ రెడ్డి, దాసరి రామ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, చింతిరెడ్డి రమణ రెడ్డి, న్యాలకొండ ప్రసన్న రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, పెద్ది లక్ష్మి మల్లారెడ్డి లు పాల్గొన్నారు..

## క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలి

- డాక్టర్ చందు నాయక్

సూర్య, హుజురాబాద్



ప్రజలు క్షయ వ్యాధి పట్ల భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి లక్షణాలు, చికిత్స మొదలైన వాటిపై అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యారోగ్య శాఖ సిబ్బంది పట్టణంలో టీబీ వ్యాధి పై అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉండడం, బరువు తగ్గుతూ ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి టిబి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. టిబి కి సంబంధించిన అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని ఆయన అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్, సిహెచ్ఓ సాజిద్, ఎన్టీఈపి సిబ్బంది కిరణ్ రెడ్డి, శశాంత్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధికారులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు అందించాలి



సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 240 నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, సీఎంపిఎఫ్ అమలుకై ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ లో నర్సరీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి లో పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు ఇతర విభాగాల్లో మాదిరిగా కనీస వేతనాలు, బోనస్, పిఎఫ్, వైద్యం, తదితర చట్టబద్ధ హక్కులు కల్పించకుండా శ్రమ దోపిడీ యాజమాన్యం చేస్తుందని, ఈ కార్మికులకు బయట అడ్డమీద కార్మికులకు ఇచ్చిన వేతనాలు కూడా వీరికి అమలు కాదని, అతి తక్కువగా 350 నుండి 420 వరకు మాత్రమే చెల్లించబడుతున్నాయని, మిగతా కార్మికుల వలె ఎనిమిది గంటల పని చేస్తారు కానీ, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయి ఉండి ఒకే కంపెనీలో రకరకాల వేతనాలతో కనీస చట్టబద్ధ హక్కులను అమలు చేయకుండా ఈ కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. కాబట్టి కార్మికులు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మి, రాజమ్మ, పద్మ, లక్ష్మి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ కి ఫిజిక్స్ లో డాక్టరేట్

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ భౌతిక శాస్త్ర అధ్యాపకుడు కల్ల రాజశేఖర్ కు ఫిజిక్స్ లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. రాజశేఖర్ ప్రొఫెసర్ జె. లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్ మాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్ నికెల్ కాపర్ నానోఫెరైట్స్ అనే అంశం మీద పరిశోధన చేసి యూనివర్సిటీకి అందించారు. కాగా ఆయన పరిశోధనకు డాక్టరేట్ అందిస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ సిపి వర్ధని తెలిపారు. రాజశేఖర్ కు డాక్టరేట్ రావడం పట్ల కిట్స్, హ్యుమానిటీస్ విభాగ అధిపతి డాక్టర్ వి. రాజేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, కళాశాల సెక్రటరీ వి. సతీష్ కుమార్ లు అభినందించారు.

## ఆహారంలో చిరుధాన్యాలు తప్పక తీసుకోవాలి

సూర్య, కోడిమ్యాల



శనివారం రోజు పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామం లోని అంగన్వాడీ సెంటర్ లో పోషణపక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లులను ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ లు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలా గురించి వివరించారు. ప్రతి రోజు వారి ఆహారంలో తప్పనిసరిగా చిరుధాన్యాలు తీసుకోవాలని తద్వారా రోగనిరోధక శక్తి శరీరానికి కావలసిన అన్నిరకాల పోషకాలు లభిస్తాయని అలాగే ప్రతి ఒక్కరూ తాజా ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తీసుకోవాలని ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి వివరిస్తూ అంగన్వాడీ లో నిర్వహించే పూర్వప్రాథమిక విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లలు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అలాగే అంగన్వాడీ సెంటర్ లోని లెర్నింగ్ కార్నర్స్ ద్వారా పిల్లల మేధోవికాసం కుంటు పడకుండా ఉంటుందని పిల్లలు ఆడుకోవడానికి బొమ్మలను స్వదేశీ బొమ్మలు ఉపయోగించే విధంగా స్వదేశీ బొమ్మల ప్రాముఖ్యత పై తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం తల్లులతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు వడ్లకొండ ఆనందలక్ష్మీ, జంకె సునిత, జంకె రమాదేవి, వేముల రాజ్యలక్ష్మి, ఆయాలు బొక్కెన అరుణ, బొక్కెన సునిత, పిల్లలు,తల్లులు, గర్భిణీలు తదితరులు,పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు స్వర్గం రవి రాజీనామా

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ నియోజకవర్గంలోని పారిశ్రామికవేత్త పద్మశాలి సంఘ నాయకులు స్వర్గం రవి బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ గ్రామానికి చెందిన రవి పద్మశాలి వర్గానికి చెందిన నాయకుడు, గత ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పనిచేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు అత్యంత సన్నిహితంగా ఉండేవారు. వివాదరహితుడుగా పేరొందిన రవి ఈ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేవాడు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది.

## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంత కార్యక్రమం

**సూర్య. ఇల్లంతకుంట.**



మండలకేంద్రమైన ఇల్లంతకుంటలోని 2 వ అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనను చేశారు.ఈనెల 9 నుండి ప్రారంభించి శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్టు ఇల్లంతకుంట సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ తెలిపారు.గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలన్నారు.ప్రభుత్వం అంగన్వాడిల ద్వారా అందిస్తున్న అందిస్తున్న పోషకాహరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండి, ఆరోగ్య వంతమైన బిడ్డ జన్మిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రహీమున్నీసా బేగం, ఒగ్గు విజయలక్ష్మి, బైరి అరుణ, కాసుపాక బాబాయి, ప్రధానోపాధ్యాయురాలు చింతకుంట శారద తదితరులు ఇల్లంతకుంట అంగన్వాడి సెంటర్ 2 లో పోషన్ పక్వాడ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈనెల 9 నుండి 23వ తారీకు వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్టు ఇల్లంతకుంట సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ తెలిపారు గర్భిణీ స్త్రీలు మిల్లెట్స్ ఫుడ్ తీసుకోవాలని టీ కాఫీలు తాగరాదని తెలిపారు ఎత్తు బరువు తగ్గిన పిల్లలకు సామ్ మామ్ ఫుడ్ అంగన్వాడి సెంటర్లలో ఇస్తున్నట్టు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం. చింతకుంట శారద,అంగన్వాడీ టీచర్లు రహీమున్నీసా బేగం ఒగ్గు విజయలక్ష్మి బైరి అరుణ కాసుపాక బాబాయి,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ కమిషనర్‌కు రాజన్న ప్రసాదాలు

**సూర్య వేములవాడ**



నూతనంగా దేవాదాయ శాఖ కమిషనర్‌గా పదవిబాధ్యతలను స్వీకరించిన యం.హన్మంతరా వును హైదరాబాద్‌లో ఈఓ డి.కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట వేద పండితులు ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్ సిసి ఎడ్ల శివ సాయి ఉన్నారు.

## రహీంఖాన్ పేటలో పాము కాటుతో ఎద్దు మృతి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన తాడూరి పరుశరాం అనే రైతుకు చెందిన ఎద్దు పాము కాటుతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పరుశరాం అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రెండు ఎద్దులను కొనుగోలు చేశాడు. ప్రస్తుత పరిస్థితులలో సాగు నీటి కొరతతో వరి పొలం ఎండిపోగా మేత కోసం ఎద్దులను కట్టివేసిరాగా పాము కాటు వేసినట్లుగా గుర్తించి, ప్రథమ చికిత్స చేసిన కూడా ఫలితంలేకుండా పోయిందని విలపిస్తూ తెలిపారు.ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికచ్చే దశలో సాగు నీరు రాక ఎండిపోతా ఉంటే విధి వక్రీకరించడంతో రైతు కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు. రైతును ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని రైతులు, గ్రామస్థులు కోరారు.

## సీఎంను కలిసిన ప్రభుత్వ విప్ ఆది

**- సాగునీటి విడుదలకు విన్నపం**

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజక వర్గంలో సాగునీరు అందించి, రైతులు పండించిన పంటలు ఎండిపోకుండా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి సమస్యను వివరించారు. శనివారం హైదరాబాద్ లో సీఎంను కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కు సీఎం ఫోన్ చేసి సాగునీటి విడుదల పై మాట్లాడారు. అనంతరం మంత్రి ఉత్తమ్ ను కలిసి స్థానిక పరిస్థితులను ఆది శ్రీనివాస్ వివరించారు. స్పందించిన మంత్రి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి రెండు నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్(సీ.ఈ)ని ఆదేశించారు. సమస్య తెలపగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఆది శ్రీనివాస్ నియోజకవర్గ రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**-చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య రుద్రంగి**



సరిహద్దు చెక్ పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శనివారం సీఐ వెంకటేశ్వర్లు రాజన్న సిరిసిల్ల సరిహద్దు రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరిని ఉపేక్షించకుండా ఖచ్చితంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియమావళిని ఎవరు ఉపేక్షించిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, చెకోపోస్టు సిబ్బందిలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు హెూళి వేడుకలు

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హెూళి సంబరాలను శనివారం ఉపాధ్యా యులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునిలు, విద్యార్థులు ఒకరికి ఒకరు వివిధ రంగుల చల్లుకొని విద్యార్థులకు హెూళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ దేశమంతా సమైక్యంగా నిర్వహించుకునే పండగ హెూళి అన్నారు. కులమతా లకు అతీతంగా హెూలీ పండుగ నిర్వహించడం జరుగు తుందన్నారు. హెూళి వేడుకల్లో విద్యార్థులు ఎటువంటి హానికరమైన రంగులు వాడకుండా పండుగ జరుపు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెం ట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం..

**- క్షయ వ్యాధి వంశ పరంపరంగా కూడా సంక్రమిస్తుంది ..**

**- తడగొండలో క్షయ వ్యాధి పై అవగాహన కల్పించిన ఏఎన్ఎం వసంత.**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ సబ్ సెంటర్లో శనివారం ఏఎన్ఎం వసంత ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి ఒకరి నుండి మరొకరికి తుమ్ము, దగ్గు ద్వారా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన వ్యక్తికి చికిత్స ద్వారా పూర్తిగా తగ్గిపోతుంది. ముఖ్యంగా క్షయ వ్యాధి సోకిన వ్యక్తి బీడీ, సిగరెట్, గుటక, పొగాకు, సారాయి తీసుకోరాదని సూచించారు. వంశ పరంపరంగా ఈ వ్యాధి సోకుతుంది ఏ వ్యక్తికైనా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది రోగి దగ్గిన తుమ్మిన వ్యాధికి కారణమైన సూక్ష్మజీవులు గాలిలో వ్యాపించి మరొకరు సోకే ప్రమాదం ఉందని అన్నారు. ఇట్టి వ్యాధి లక్షణాలు ఎక్కువ రెండు వారాలు జ్వరం రావడం, తుమ్మటం తగ్గటం ద్వారా గుర్తించవచ్చని ఎవరికైనా ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వైద్య అధికారులు సంప్రదించాలని క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉయ్యాల రాజమణి, రేండ్ల మహిపాల్ ,సింగరి వెంకటేష్ ,గుంటి కొమరయ్య, కొరేపు మహేష్ ,విలాసాగర్ శంకరయ్య ,ఆశా వర్కర్లు అనసూర్య,సునీత ఉన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎసీడీపీఓ సుచరిత**

**సూర్య రుద్రంగి**



పోషక విలువలు కలిగి న ఆహారంతోనే సం పూర్ణ ఆరోగ్యం సాధ్య మని ఎసీడీపీఓ సుచ రిత అన్నారు. పోషన పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రంగి మండలం మానాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మేల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసీడీపీఓ సుచరిత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పోషక ఆహారంపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యత, హిమోగ్లోబిన్, ఐరన్ టాబ్లెట్ వంటి వాటిపై గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పిచడం జరిగిందన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న సరకులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత, డిహబ్ సిబ్బంది దేవిక, సఖి సెంటర్ సిబ్బంది విజయ, అంగన్వాడీ కార్యకర్తలతో ఎఎన్ఎలు, హెల్త్ సిబ్బంది పాటు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి అడ్వకేట్ వెంకట్ రెడ్డి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



బొప్పాపూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల కోర్టు అడ్వకేట్ కొండాపురం వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శనివారం కాంగ్రెస్ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. వెంకట్ రెడ్డి సేవలను కచ్చితంగా ఉపయోగించుకుంటా మని, ఆయనకు తగిన ప్రాధాన్యత ఇస్తామని కేకే హామీ ఇచ్చారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పేద ప్రజలకు న్యాయప రమైన సమ్యసలల్లో సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

# అవగాహనతో టీబీకి అడ్డుకట్ట....

## - డాక్టర్ సురేంద్ర బాబు, ఎండీ, వారాహి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

క్షయ వ్యాధిపై ప్రజల్లో సంపూర్ణ అవగాహన ఉంటే ఆ వ్యాధి నివారణ సులభమని వారహీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ సురేంద్రబాబు అన్నారు. నేడు క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన క్షయ వ్యాధి పై వివారణాత్మకంగా తెలిపారు.



**అల్పాదాయ దేశాల్లో సమస్య...**

ప్రపంచవ్యాప్తంగా టీబీ, డ్రగ్-రెసిస్టెంట్ టీబీ నిర్ధారణ సవాలుగా మారింది. మూడింట రెండొంతులు టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించడం కష్టంగా మారింది. టీబీతో బాధపడుతున్నవారు ఆల్ఫా, మధ్య ధాయ దేశాలైన బంగ్లాదేశ్ ,చైనా, ఇండియా, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ మరియు దక్షిణ ఆఫ్రికాలో ఎక్కువ మంది ఉన్నారు.

**మొదట టీబీని గుర్తించింది.....**

మనిషి మనుగడను శాసించిన క్షయ కారక సూక్ష్మ క్రీమిని మొదట గుర్తించింది జర్మన్ శాస్త్రవేత్త రాబర్ట్ కోచ్. ఇందుకోసం కోచ్ 1905 లో నోబెల్ పురస్కారం అందుకున్నారు. నాడు ప్రతి ఏడుగురిలో ఒకరిని బలిగొన్న సందర్భం.

**ప్రముఖులను వదలని క్షయ....**

క్షయవాదితో ప్రముఖులు నెల్సన్ మండేలా, కమల నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ రామానుజన్, మహమ్మద్ అలీ జిన్నా, అమితాబచ్చన్ లాంటి వాల్లంత బాధితులే ఇలాంటి టీబీని 2030 నాటికి జయించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెలుతున్నది. వరల్డ్ టీబీ డే సందర్భంగా క్షయ వ్యాధికి కారణం, నివారణ చర్యలు....

**క్షయ వ్యాధి రావడానికి కారణాలు...**



1. ఊపిరితిత్తుల టీబీ గల వ్యక్తి మాట్లాడినప్పుడు, పాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియా గాలిలో విడుదలయితే అది పీల్చిన వ్యక్తికి టీబీ సోకుతుంది.
2. పల్మనరీ టీబీ ఉన్న వ్యక్తితో సుదీర్ఘ సమయం గడిపితే
3. ధూమపానం
4. పోషక ఆహార లోపం
5. రద్దీ వాతావరణం లో ఉండటం (టీబీ గల ఎవరి వల్లనైనా అది సంక్రమించవచ్చు)
6. పొగ, దుమ్మును విడిచే ఫ్యాక్టరీలు, చిన్న తరహా పరిశ్రమల పని చేయడం.

టీబీ ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.....

1. ఆహారంలో తృణధాన్యాలు, పప్పులు, గుడ్డు,చేప, మొదలైన ఆహారం తీసుకోవాలి
2. పరిశుభ్రతను పాటిస్తూ దుమాపానానికి దూరంగా ఉండాలి.
3. వైద్యులు సూచించిన మేర మందులను వాడటం.
4. సమూహ మధ్యలో తిరిగేటప్పుడు ఖర్చిఫ్ ఉంచుకోవాలి.

**వ్యాధి ప్రమాదం ఎప్పుడు కాదు....**

1. టీబీ ప్రాణాంతక వ్యాదే అయినప్పటికీ సరైన సమయంలో వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి
2. వ్యాధి నిర్ధారణ అయిన పిదప వైద్యులు సూచించిన విధంగా మందులు వాడాలి, పోషకాహారం తీసుకోవాలి
3. క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చికిత్స కాలంలో నెలకు రూ.500 వందలు అందిస్తున్నదని దాని ఉపయోగించుకొని సరైన ఆహారం తీసుకోవాలి.
4. వ్యాధి సంపూర్ణంగా తగ్గినప్పుడు సాధారణంగా అందరి మధ్య హాయిగా ఉండవచ్చు.

## మహా భీమ్ యాత్రను

# జయప్రదం చేయాలి

## - కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**



అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ యాత్ర కరపత్రాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 ఆదివారం సాయంత్రం 4:30 లకు కిసాన్ నగర్ నుండి కోర్టు చౌరస్తా వరకు భీమ్ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. నగరంలో ఈ యాత్ర కిసాన్ నగర్ లక్ష్య స్కూల్ నుండి టవర్ సర్కిల్, బస్టాండ్,గీతా భవన్, ఐబి చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్,కొమ్ముల కరుణాకర్, గసికంటి దీపక్, మాతంగి సుమిత్, ఆసంపెల్లి వినయ్ సాగర్ ,దాసరి సాయిచరణ్ ,తాండ్ర రాకేష్ ,ఎనుగందుల కళ్యాణ్, దాసరపు వంశీ, ఇటుకల డేవిడ్, కటుకూరి శ్రీకృష్ణ, జయాకర్,చంటి, అజయ్, ప్రభాస్, రతన్, గణేష్, శేఖర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనయే లక్ష్యంగా పనిచేయాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న క్షయ నివారణ కార్యక్రమం సిబ్బంది, రాఘవపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 24 2025 వరకు క్షయ వ్యాధిని నిర్మూలిం చడంలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. క్షయ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వారానికి మించి దగ్గు ఉన్నవారు, ఆకస్మికంగా బరువు తగ్గిన వారు, రాత్రి సమయంలో జ్వరం రావడం, చెమటలు పట్టడం, అలసట, ఛాతి నొప్పి, రక్తంతో కూడిన తెమడ రావడం లాంటి లక్షణాలను క్షయ వ్యాదిగా అనుమానించి తెమడ పరీక్షలు చేయించుకునుటకు ప్రజలను ఆశ లు, ఆరోగ్య కార్యకర్తలు ప్రోత్సహించాలని అన్నారు. క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ 'అవును క్షయ వ్యాధిని మనం అంతం చేయగలం' అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పోషకాహార కిట్స్ అందించుటకు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి, పెద్దపల్లి, కొందరు ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు సహకారం అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమములో సంబంధిత వైద్య అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ కమిషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడి నందున, ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కావున బాధితుల నుండి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారంనాడు మాత్రమే స్వీకరించబడునని తెలిపిన విషయం విధితమే. కాగా ఈ నెల 25వ తేదీ సోమవారంనాడు హోలీ పండగ సందర్బంగా సెలవు ఉన్నందున ఆరోజు ఫిర్యాదు చేయదలచినవారి నుండి ఫిర్యాధులు బుధవారం అనగా మార్చి నెల 27వ తేదీ నాడు స్వీకరించబడునని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు బుధవారం సప్రదించగలరని విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ కమీషనరేట్ నందు ప్రతిరోజూ (పని దినాలలో) మధ్యాహ్నం 12 గంటల నుండి 01 గంట వరకు ప్రజలకు విజిటింగ్ అవర్స్ (సంప్రదించు వేళలు) కలవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.



# అంతర్ రాష్ట్ర కాపర్ వైర్ దొంగల ముఠా అరెస్ట్

## - చాకచక్యంగా పట్టుకున్న ఎన్టీపీసీ పోలీసులు - నిందితుల వివరాలు వెల్లడించిన ఏసిపి మడత రమేష్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం కమిషనరేట్ పరిధిలో వరుసగా ట్రాన్స్ఫార్మర్ లు, రైతుల పంపు మోటర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర కాపర్ వైర్ దొంగల ముఠాను ఎన్టీపీసీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ కు వచ్చిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్ నిందితుల వివరాలను వెల్లడించారు. ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ కిరణ్, గోదావరిఖని సబ్ డివిజన్ పోలీస్ క్రైమ్ టీం తో నిందితుల కోసం గాలిస్తుండగా స్థానిక గౌతమినగర్ సెంటర్ వద్ద నిందితులు తారసపడడంతో అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు గుర్రాల చంటి, గుర్రాల సుధాకర్, కోట వంశీలు దొంగిలించిన సొత్తు 100 కిలోల కాపర్ వైర్ ట్రాలీ లో వేసుకొని, వారికి ముందు గుర్రాల మనోజ్, గుర్రాల రాజేష్ అలియాస్ రాజు లు వారి యొక్క మోటార్ సైకిళ్ల పై ఎన్టీపిసి కి వస్తుండగా, మార్గ మధ్యములో గౌతమినగర్ సెంటర్ వద్దకు రాగానే పోలీసులు వారి వాహనాలు ఆపి తనిఖీ చేశారు. అనుమానం వచ్చి వారిని విచారించగా వారు కాపర్ వైర్ దొంగిలించే ముఠాగా గుర్తించినట్లు ఏసిపి వివరించారు. గోదావరిఖని పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన గుర్రాల చంటి, మార్కండే కాలనీకి చెందిన గుర్రాల మనోజ్, గుర్రాల సుధాకర్, గుర్రాల రాజేష్ అలియాస్ రాజు, కోట వంశీ, కోట రాజశేఖర్, కోట సంతోష్ ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతూ దొంగిలించిన కాపర్ వైర్ ను



గోదావరిఖని ఏరియా లోని విజయ్ సింగ్, ఎల్లేష్ (రిసివేర్స్) లతో పాటుగా, గ్రామాలలోకి వచ్చి పాత ఇనుప సామాను కొనే గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి తద్వారా వచ్చే డబ్బుల తో జల్సాలకు పాల్పడుతున్నట్లు విచారణ లో వెల్లడైనట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను దర్యాప్తు అనంతరం కోర్ట్ లో హాజరుపరచినట్లు ఏసిపి తెలిపారు. పరారీలో కోట రాజశేఖర్, కోట సంతోష్ , విజయ్ సింగ్ (రిసివేర్), ఎల్లేష్ (రిసివేర్) ఉన్నట్లు చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగుండం సీఐ జి.అజయ్ బాబు, ఎన్టీపిసి ఎస్ఐ టి.ఉదయ కిరణ్, కానిస్టేబుళ్లు ఎన్.మల్లిఖార్జున్, టి.అంజయ్య, దుబాసి రమేష్, జె.రమేష్ కు ఏసిపి రమేష్ తగు రివార్డులు అందజేసి అభినందించారు.

# నీళ్లు విడుదల లేక ఎండుతున్న పంటలు

**- ఎల్లంపల్లిలో నీళ్లున్నా పంటలు ఎండబెడ్తున్న కాంగ్రెస్ - యాసంగికి నీళ్లు ఇస్తమని మభ్యపెట్టి మోసం చేసిండ్లు**

**- ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలే - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**

ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, స్థానిక పాలకులకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని,



నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు ఆగమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెట్లు తెరిచామని, ఎవరైనా పార్టీలోకి చేరవచ్చని ప్రకటనలు చేస్తున్న పాలకులు రైతులకు భరోసా కల్పించేలా ప్రాజెక్టుల గేట్లు తెరువాలని ఆయన హితవు పలికారు. పార్టీ గెట్లు తెరిచే బదులు ప్రాజెక్టుల గేట్లు తెరిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్న నాయకులు రైతుల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పదవుల కోసం ఆరాటపడవద్దని, రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేయాలన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం, నీళ్లు ఇచ్చి ఆదుకున్నాడని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎం ఇచ్చిందని, ఏం పని చేస్తుందని చెప్పుకోలేనిపరిస్థితి ఉందని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత పాలకులు, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేయాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

## పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ (ఎన్ఆర్ఐ) 1లక్ష విలువగల కంప్యూటర్స్, ప్రింటర్స్, టేబుళ్లను శనివారం వితరణ చేశారు. పాఠశాలలో కంప్యూటర్ సేవలను ఎంఈవో దూస రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. సాంకేతిక విద్యనందించేందుకు విద్యార్థుల ప్రయోజనం కోసం కంప్యూటర్‌ను అందజేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి , ఉపాధ్యాయులు మల్లేశంగౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

**- గర్భిణీలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలి.**

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని ముత్తారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చంటి పిల్లలకు సామూహిక అక్షర అభ్యాసనాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు అయిన , ఏఎన్ఎం ఎల్ సుమలత, ఆశ వర్కర్ కే పద్మ, కె మల్లేశ్వరి, అంగన్వాడి టీచర్ కే భాగ్యలక్ష్మి, తల్లులు ఎన్ కవిత, గర్భిణులు జాగ్రత్త వహించాలి. పౌష్టిక అహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలనీ, పోషక అహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుంది అని అన్నారు. గర్భం నుండే జాగ్రత్త తప్పనిసరి వహించాలని అన్నారు.

## చెక్ పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు చేయాలి





**- ఆర్ డి ఓ గంగయ్య**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు చేయాలని ఆర్ డి ఓ గంగయ్య అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏసీపీ క్రిష్ణ తో కలిసి ఎన్నికల బందోస్తు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఓటర్లను డబ్బు, మద్యం ప్రలోభాలకు గురి చేయకుండా ప్రత్యేక నిఘ ఉంచాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, డబ్బులు పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వ్యక్తిగత కక్షలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐలు, తహసిల్దార్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయం దేవస్థానం కమిటీ చైర్మన్ గా రాజు.

**సూర్య,రాయికల్2**



మండలంలోని రామాజీపేట శ్రీ సీతారామ దేవాలయం కమిటీ చైర్మన్ గా కోల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ఆవరణలో నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో ఉపాధ్యక్షులు గా అనుపురం సత్యం గౌడ్,బోయిని నరేందర్, ప్రధాన కార్యదర్శి గా చల్ల రాజేందర్, కోశాధికారిగా అయిండ్లేని గంగారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా యుద్ధం గంగారెడ్డి, మూడపెల్లి రమేష్, ఈద్దం సుధీర్ రెడ్డి,యాచమనేని శ్రీనివాసరావు, దుగ్యాల రాంపతిరావు,బేతి ఆనంద్ రెడ్డి, మాణిక్యం గంగాధర్, దుగ్యాల సంతోష్ రావు, జగ్రేట్ హరీష్ రావు, గౌరవ సలహాదారులుగా వాసరి రవి, బెజ్జంకి మోహన్,భీమారెడ్డి,రాములు, ఆకుల మహేష్, ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ,తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు వినతి**

**సూర్య మంథని**



మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యం లో నూతనంగా ఎనికైనా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ మరియు వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్యకు పుష్పగుచం అందించి సాల్వతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు, బట్టలు రావటం లేదని, నాలుగు నెలలుగా ఏరియర్స్ రావటం లేదని, కార్మికులకు పని ముట్లు ఇవ్వటం లేదని, ఇట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్మికులకు ఒక పూట పని పెట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కారిక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, యూనియన్ నాయకుడు వడ్ల కొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగరపు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-మైనార్టీ కాంగ్రెస్ నాయకులు.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు, గుండారం గ్రామానికి చెందిన సులేమాన్ ఖాన్ ( నవాబ్), సుల్తానాబాద్ కు చెందిన మొబిన్ లు కోరారు. ఈ మేరకు గుండారం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధినాయకత్వం టికెట్ ఖరారు చేయడం శుభ పరిణామమని, ఈ ఎన్నికల్లో ఎంపీగా వంశీకృష్ణ 2 లక్షల పైచిలుకు మెజారిటీ ఓట్లతో గెలుపొందడం ఖాయమని అన్నారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం యువనేత వంశీకృష్ణతో అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. అలాగే వంశీకృష్ణకు టికెట్ ఖరారు చేసిన సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వేదవ్యాస్ లో ముందస్తు హెూలీ సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో ముందస్తు హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ హెూలీ పండుగ ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలు రంగుల మయంగా, సుఖ సంతోషాలతో విరాజిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ కె సదయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జి లావణ్య, ఎం జమున ,ఎం శ్రీకాంత్, ఎండి రహీంపాష ,బి రమ్య, డి స్వాతి ,పి శ్వేత ,ఎం శ్రీలేఖ, ఎం నిహారిక, సిబ్బంది అశోక్, బద్రి, రాములు, స్వరూప ,రాజలింగు విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ వాసి షంషీర్ కి డాక్టరేట్ పట్టా

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన షంషీర్ బనారస్ హిందూ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. షంషీర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జ్యోతి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తూనే తెలంగాణ రాష్ట్రంలో తెలుగు మీడియం విద్యార్థులకు ఉద్యోగాలు అవకాశాలు లభించే , సాధ్యసాధ్యాలపై (2010- 2015) అనే పరిశోధన అంశం మీద ప్రొఫెసర్ డాక్టర్. వినోద్ కుమార్ మిశ్రా పర్యవేక్షణలో డాక్టరేట్ పట్టాను బనారస్ హిందూ యూనివర్సిటీ ప్రధానం చేసింది. కళాశాలలో ప్రిన్సిపల్ గా పని చేస్తూనే డాక్టరేట్ సాధించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, అధ్యాపక బృందం కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## రెవెన్యూ కార్యాలయంలో ఈనెల 28న ఇసుక బహిరంగ వేలం

**సూర్య మంథని**

ఈ నెల 28న మంథని రెవెన్యూ కార్యాలయంలో ఇసుక వేలం ఉందని మంథని తహసీల్దార్ రాజయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో 28న ఉదయం 11:30 కు ఇసుక వేలం బహిరంగంగా ఉంటుందని, ఆసక్తి కలవారు 5000 ధరావస్తు సొమ్ము జమచేసి పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న తీసుక లారీలను సీజ్ చేసి ఇసుకను స్వాధీనం చేసుకున్న ఇసుకను మంథని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిల్వ చేయడం జరిగిందని, సుమారు 85 టన్నుల ఇసుక ఉంటుందని పేర్కొన్నారు. వేలానికి సంబంధించి పూర్తి బాధ్యత అధికారులకు ఉంటుదని ఆయన పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హై అలర్ట్

- తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు జిల్లాల పోలీసు ఉన్నత అధికారుల సమావేశం - సమావేశానికి హాజరైన రామగుండం సీపీ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు శనివారం మహారాష్ట్రలోని గడ్చిరోలి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. గడ్చిరోలి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంకిత్ గోయల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయడం,



ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించిన సీపీ శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. ముందుగా ఇక్కడి కమిషనరేట్ కార్యాలయం నుండి సీపీ శ్రీనివాసులు, ఆసిఫాబాద్ ఎస్పీ కె.సురేష్ కుమార్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, మూడు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్.బి.డబ్ల్యు వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని అధికారులు ఒకరినొకరు సూచించుకున్నారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించు కుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో ముగిసిన బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన టోర్నమెంట్ లో మంథని జేఎన్టీయూ జట్టు వరంగల్ కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలపై నెగ్గి విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. అక్షయ్ 24, నాగకృష్ణ 23, వేణు యాదవ్ 19 పరుగులు చేయగా సోను 3, రితిన్, లోకేష్ కుమార్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 100 పరుగులకే ఆలౌటైంది. సాయి 30 పరుగులు చేయగా నాగకృష్ణ 3, వేణు యాదవ్ 3, విష్ణు రాథోడ్ 2 వికెట్లు తీసి గెలుపులో కీలక భూమిక పోషించారు. మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ గా వేణు యాదవ్ ఎంపికయ్యాడు. సెమిఫైనల్లో మంథని జట్టు వాగేశ్వరి కళాశాలపై, వాగ్దేవి జట్టు హుజురాబాద్ కిట్స్ కళాశాలపై నెగ్గి ఫైనలక్కు



చేరుకున్నాయి. ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు పరుగులు సాధించింది. మొదటి సెమిఫైనల్లో వాగేశ్వరి మొదట బ్యాటింగ్ చేసి 61 పరుగులే చేసింది. జగదీశ్ 21, ఉదయ్ పటేల్ 17 పరుగులు చేయగా విష్ణు రాథోడ్ 4, వేణు యాదవ్, ఎస్ గణేష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం మంథని జట్టు 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అక్షయ్ కుమార్ 24 పరుగులు చేశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా విష్ణు రాథోడ్ ఎంపికయ్యాడు. రెండవ సెమీఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 4 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది. సాయి 49, కనకం తరుణ్ 46 పరుగులు చేయగా కెప్టెన్ అజయ్ 2 వికెట్లు తీశారు. అనంతరం కిట్స్ జట్టు కేవలం 76 పరుగులే చేసింది. జెస్సీ రైడర్ 36 పరుగులు చేయగా రితిన్ 3, కనకం తరుణ్, చెరుకు రాహుల్ చెరో రెండు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా కనకం తరుణ్ ఎంపికయ్యాడు. ఉత్తమ ప్లేయర్ రితిన్ (వాగ్దేవి), ఉత్తమ బ్యాటర్గా సాయి (వాగ్దేవి), ఉత్తమ బౌలర్ విష్ణు రాథోడ్ (మంథని జేఎన్టీయూ) ఎంపికయ్యారు. విజేతలకు ఎస్బిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హజరై బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ అనుపమ్ ఆదర్శ్ ముఖ్య అతిథిగా హాజరవ్వగా, ఇంజనీర్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇండియా చైర్మన్, సింగరేణి అడిషనల్ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, రీజినల్ బ్యాంకు మేనేజర్ పీయూష్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ తో బాధితుడికి ఫోన్ అప్పగింత

**సూర్య కోనరావుపేట**





కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ముహమ్మద్ అజీజ్ తన మొబైల్ ఫోన్‌ను గత వారం పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని, www.ceir.gov.in వెబ్ సైట్ లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్‌కార్డును వేసుకోవడంతో ఈ వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం కోనరావుపేట పోలీసులకు చేరడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకొని పోగొట్టుకున్న వ్యక్తికి కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై డి.ఆంజనేయులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు





**సూర్య సిరిసిల్ల టౌన్**

అంతర్జాతీయ కృషి చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 24 ఆదివారం రోజున శ్రీ గౌర పూర్ణిమ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ సిరిసిల్ల ఇన్చార్జి ప్రాణనాథ దాసు తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇస్కాన్ సెంటర్ ఇన్చార్జ్ ప్రాణనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ గౌర పూర్ణిమ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు.శ్రీకృష్ణ చైతన్య మహాప్రభు దినోత్సవం సందర్భంగా మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు.ఆదివారం ఉదయం నుండి హరినామ సంకీర్తన,మహా అభిషేకం,మంగళ హారతి వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నమని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమం తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల ఇస్కాన్ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ దాస్,భక్తదాస్,మేఘనాథ్ దాస్ పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు

- మే 13 న పార్లమెంట్ ఎన్నికలు

-మంథని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హనుమ నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు ప్రారంభమైందని మంథని ఆర్డీవో, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి. హనుమ నాయక్ తెలిపారు. మంథని నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నూతనంగా పారుపల్లి దగ్గరలోని శాత్రజు పల్లిలో, పాలకుర్తి ప్రాంతం లోని భీమ్లా నాయక్ తండాలో నూతన పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశాం. 37 మంది సెక్టర్ ఆఫీసర్లుగా నియమించాం. 30 మందితో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు ఏర్పాటు చేశాం. కాటారం, మహాముత్తారం, మల్హార్ మండలాలలో ఒకటి, రామగిరి, కమాన్ పూర్, మంథని, ముత్తారం మండలం లో ఒకటి, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాల్లో ఒక్క టీమ్ పని చేస్తుంది. ఎగ్లాస్పూర్, కొయ్యూరు, కాళేశ్వరం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసాం. 30 మంది సిబ్బంది నిరంతరం పని చేస్తారు. ఈవీఎం మానిటరింగ్, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఆయా మండలాల తహసీల్దార్ లు , మోడల్ కోడ్ కండక్ట్ ఎంపీడీఓ లు పర్యవేక్షిస్తారు. వీడియో, అకౌంట్ టీమ్ లు పర్యటిస్తున్నాయి. సెంటినరీ కాలనీ జే.ఎన్.టి.యు కళాశాలలో ఈవిఎమ్ లు భద్రపరుస్తాం. కౌంటింగ్ ఇక్కడే జరుగుతుంది. మే 13 న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4 న కౌంటింగ్ జరుగుతుంది. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు అవుతుంది. ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎన్నికల నిబంధనల లో భాగంగా రూ. 50 వేలు మించి తీసుకోపోరాదు. అంతకు మించి డబ్బులు దొరికితే సీజ్ చేసి ఐ.టి శాఖ కు అప్పగిస్తాం. 85 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ -1 వ తేదీ లోగా దరఖాస్తు అందించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో 10 మండలాలలో 1,17,271 మంది పురుషులు,1,21,820 మంది మహిళలు,17 మంది థర్డ్ జెండర్ ఓట్లు కలుపుకుని మొత్తం 2,39,108 ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

# ఘనంగా కళాశాల వార్షిక క్రీడా, సాంస్కృతిక దినోత్సవ సంబరాలు

**సూర్య మంథని**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో శనివారం ఘనంగా కళాశాల వార్షిక క్రీడా సాంస్కృతిక దినోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి. తాహెర్ హుస్సేన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి నిరంతరం శ్రమించాలని ఆ విధంగా శ్రమించినట్లయితే విజయం తప్పక వరిస్తుందని, చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకున్నట్లయితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల సి.పి.డి.సి సెక్రటరీ మాదాడి ప్రభాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కొండేల మారుతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని బాటని అధ్యాపకురాలు మయూరి పాల్గొని మాట్లాడుతూ తాము ఎల్లప్పుడూ కళాశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలియజేశారు. తదనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడా సాంస్కృతిక అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిషయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, గ్రంథ పాలకులు డాక్టర్. భరత్ , అధ్యాపకులు సతీష్, అమర్నాథ్ ,ముకుందం, మానస ,రజిత బోధనేతర సిబ్బంది అశోక్ ,శ్రీనివాస్ సుధాకర్ ,ముజాహిద్ ,రాజు దుర్గరాజు ,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తవద్దు

-ఎంపీడీవో శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవిలో తాగునీటి సమస్య తలెత్తవద్దని రామగిరి ఎంపీడీవో బి. శైలజ రాణి అన్నారు. శనివారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్రాగు నీటి కి సంబంధించి వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఏదైనా సమస్య వచ్చిన వెంటనే చర్య తీసుకోవాలని అన్నారు. ప్రతీ రోజు క్లోరినేషన్ చేసిన తరువాతనే నీటిని వదలాలని, క్లోరో స్కాప్ ద్వారా నీటిని పరీక్షించాలన్నారు. ప్రతీ 10 రోజులకు ఒక సారి అనగా 1,10,21 తేదీలలో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఎ ఈ వంశీ,ఎంపీఓ సమ్మిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆదివరహ దేవాలయంలో 26వ తేదీన టెండర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం లోని శ్రీ ఆదివరహ స్వామి దేవాలయంలో కిరాణా సామాగ్రి సరఫరా చేయడం కొరకు టెండర్లు పిలవడం జరిగింది. ఈ టెండర్ లో పాల్గొనడానికి రూ.500/- డిడి తీసి షెడ్యూల్ తీసుకోవాలని ఆలయ అధికారి తెలిపారు. టెండర్ పాల్గొనడానికి ఈ నెల 26వ తేదీ చివరి తేదీ అని తెలిపారు.